ఆంధ్ర తరంగిణి

విజయవాడలో ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి జీవనవ్యయం

మొన్నటి రెండు పంచవర్ష ప్రణాళికలలో ధరల పెరుగుదలను ప్రభుత్వం అరికట్టగల్గివుంటే ఈనాడు కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఈసమ్మెకు దిగవలసిన పరిస్థితులు ఉండేవేకావు. "ధరలనైనా తగ్గించండి లేదా ధరలకనుగుణ్యంగా ఎలవెన్సునైనా పెంచండి" అని ఉద్యోగుల కోరుతున్నారంటే అందులో సబబులేదని సమ్మెను వ్యతిరేకించేవారు సయితం చెప్పలేరు కారణం ఈ కూత్రాన్ని ప్రభుత్వమే అంగీకరించింది గనుక!

ఎప్పుడు సమ్మె జరిగినా ఆ సమ్మెను ఏదో రాజకీయ పార్టీలు తమస్వార్థంకోసం ప్రోత్సహిస్తున్నాయనీ, ఆ సమ్మె జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమనీ పాలకవర్గం, పారిశ్రామిక యాజమాన్యులు చెప్పడంకద్దు సామాన్య కార్మికులైతే మధ్యతరగతులను, ఉన్నత తరగతులను ఈ వాదనలతో సులువుగా ఆకట్టవచ్చు కాని విద్యాధికులైన మధ్యతరగతుల వారే ఈసమ్మె శ్రేయోభిలాషులని రావడంతో ఈ రెండు వాదనలపట్ల ఇప్పుడు లైటుపడుతున్నట్లు కన్పడంలేదు

కేంద్ర ప్రభుత్వోద్యోగులను ఏదో స్వార్థ రాజకీయపార్టీల నిరాదారాలకు మోసపోయేటంత అజ్ఞానులుగా చిత్రిస్తూ, వారికి దేశభక్తిలేదనీ ప్రచారం చేయడం అంటే అది వారిపట్ల అన్యాయం చేయడమే అవుతుంది మరింతగా వారి అవిశ్వాసం కొని తెచ్చుకోవడమే అవుతుంది ప్రధానిసెహ్రూని కేడియోలో ప్రసంగిస్తూ అట్టి వాదనలే చేశారు

కాని నిజంగా కేంద్ర ప్రభుత్వోద్యోగులను సమ్మెకు ప్రోత్సహించుతున్నది ఎవరు? వారి నిత్యజీవిత పరిస్థితులే, దైనందిన జీవితంలో వారు పడుతున్న పాట్లే తప్ప మరేమీకాదు!

"ప్రణాళికల వలన మీ జీవితాల్లో కల్గిన మేలు ఏమిటి? అని ఏ ఉద్యోగినైనా అడగండి! ఒక్కటే సమాధానం వస్తుంది "మేలు కాదు. నాకాటికి తీసికట్టు జీవితం" అని చెబుతారు. చెప్పడమే కాదు, పది సంవత్సరాల కాలంలో పెరిగిన జీవన వ్యయంలో వారి కుటుంబ పరిస్థితులు, యిల్లూ, కాలికి గడ్డలు, ఆరోగ్యం, చదువు సంధ్య, పోషణ మూస్తే యెవరికైనా బోధపడుతూంది.

* * *

విజయవాడలో నివసించుతున్న ఒక కేంద్రప్రభుత్వోద్యోగి కుటుంబ ఆర్థిక జీవనం యీవిధంగా వుంది. మీకూ నిత్యజీవితంలో తెలిసినదే అయినా చదవండి.

(1) కుటుంబ సభ్యులసంఖ్య 7 పెద్దలకి పిల్లలు 4. (2) ఇంటిఅద్దె రు 30 (3) కరెంటు 5, ఇంటికదులుసంఖ్య 4 కిరదులు, వంటగది, వరండా, తుళాయి లేదు. (4) కరెంటు, మరుగుదొడ్డి, స్నానాలగది వున్నాయి (4) నెలకు వంట చెరకు రు 12 (5) దోబీయ్యే ఖర్చు రు 12/- (6) పుస్తకాలు, టాయిలెట్లు, తలనూనె ఖర్చు రు 5/- (7) పిల్లల చదువులకయ్యే ఖర్చు పుస్తకాలు వగైరా రు 15/-; (8) భార్యకు, పిల్లలకు రు 2/- (9) వైద్యం, మందులు (నెలకు) రు 15/- (10) పండగలు, పబ్బాలు, సాంఘిక మర్యాదలకు రు 5 (11) బట్టలు సంవత్సరానికి రు 300, నెలకు రు 25/- (12) సినిమాలు వగైరా రు 5/- (13) ఉద్యోగి స్వంత ఖర్చు రు 10/- (14) పాదరక్షలు సంవత్సరానికి రు 15/- నెలకు 1-4-0 (15) యింటి పనివునికి రు 5/- (16) భోజనం కాఫీవగైరా ఖర్చు రు 132/- (17) పుస్తకాలు, పత్రికలు రు 40/- (18) పాలు, మజ్జిగ రు 25/- నూనె 7/- నెయ్యి 10/- కూరగాయలు 10/- పప్పులు, ఉప్పులు మిర్చి మొదలైన కిరాణా సామగ్రి రు 20/- పళ్లు, ఊరగాయలు 5/- కాఫీ, పంచదార 15/- (17) ప్రయాణం ఖర్చులు రు 5/- 18] యితర చిల్లర ఖర్చులు రు 5/-.

మొత్తం నెలకు 280 మించింది కుటుంబవ్యయం

ఆదాయ

ఈ ఉద్యోగి సర్వీసు 10 సంవత్సరాల జీతభత్యాలు మొత్తం రు 155 యిందులో మూలవేతనం రు 93-0-0, అధి ధరల ఎలవెన్సు, రు 50-0-0, కాస్కాలిక హెచ్చింపు 5-0-0 యింటి అద్దె ఎలవెన్సు 7-0-0.

అంటే నెలకు కనీసం వంద రూపాయల పైన లోటు బడ్జెట్ తో ఈ ఉద్యోగి కుటుంబం నడుస్తుందన్న మాట.

లోటుబడ్జెట్ ఏవిధంగా? అప్పులు పాలవడంద్వారా! అందువలన ఏర్పడే మానసిక క్లేశాలు, నెలమొదటి రెండు వారాల తరువాత చేతిలో డబ్బులేక నడే అవస్థలు ఈ ఉద్యోగి శారీరక మానసిక స్థితిని కృంగతీస్తున్నాయి. ఈ బడ్జెట్ కూడా కుటుంబానికి సరిపోవడం లేదు పిల్లలకు అనారోగ్యాలు భార్యకు అనారోగ్యం వలన డాక్టర్లకు ఇంకా ఎక్కువ బిల్లులు చెల్లించుతున్నాడు. పిల్లలకు పాలు యితర ప్రత్యేక పోషణలేదు అకస్మాత్తుగా భార్య ప్రసవించినపుడు అదనపు ఆహారం టానిక్కులు తీసుకోడానికి అవకాశంలేదు

మొదటి పేమిషన్ సిఫారసుల వలన మూలవేతనం 45 నుండి 55, అధిక ధరల ఎలవెన్సు 45 నుండి 50 కు హెచ్చింది 1958 లో రు 5/- కాస్కాలిక హెచ్చింపు లభించింది

రెండవ పేమిషన్ వచ్చిన తరవాత మళ్లీమా జీతం, అలవెన్సులు పెరగలేదు. అకస్మాత్తుగా పని మాత్రం పెరిగింది

అంతక్రితం ప్రతీ శనివారం ఒక పూట పనిఉండేది యిప్పుడు నెలకు ఒక శనివారం పూర్తిపనులు మిగిలిన శనివారాలు పూర్తిపని చేయవలసి వస్తున్నది శ్యాజుల్ నెలకు 15 రోజుల నుండి 12 రోజులకు తగ్గించారు

గొంతెమ్మ కోర్కెలా?

ఈఉద్యోగిని అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు గమనించండి

"ఈ అదనపు ఖర్చును ఏ విధంగా సరిపుచ్చుకున్నారు?

"కేంద్రప్రభుత్వం డెఫిషిట్ ఫైనాన్సింగ్ పద్ధతి ప్రవేశపెట్టింది మీకూ? నేను అకస్మాత్తుగా చేస్తున్నాను అంటే అప్పులు, అరువుల ద్వారా!

"మీవి గొంతెమ్మ కోర్కెలని కొందరంటున్నారు?"

"నాకు కూడా నెలకు వెయ్యి రూపాయల జీతం ఉంటే నేనూ అల్లాగే అంటాను"

"మీకు జీతాలు పెంచితే ప్రణాళికలకు భంగం వస్తుందని శ్రీ నెహ్రూ అంటున్నారే?"

"నాకు రాజకీయాలు ఏ పీలేవు నెహ్రూమీద నాకు చాలా భక్తి విశ్వాసం ఉంది కాని ఆయనలో విశ్వాసం నాకు క్రమంగా సన్నగిల్లుతూంది ఆయన చెప్పేమాటలకు ఆచరణలో జరిగే తీరుకు ఏమీ పొంతన ఉండడంలేదు ప్రణాళిక అంటున్నారు కాని మా జీవితాల్లో వచ్చిన మార్పుఏమీలేదు పరిశీలిస్తే ఒక్కొక్క రాత్రి హఠాత్తుగా తమ కుటుంబం దాని భవిష్యత్తును తలచుకుంటే నిద్రపట్టడంలేదు ఆరోగ్యకరమైన పద్ధతులో పడుతు నాకు ఎట్టి వ్యసనాలు సిగరెట్లు, పత్రికలేవీలేవు నేను సినిమాకు కూడా తరచు వెళ్ళను నాది విలాస జీవితమని ఎవరూ అనలేరు కుటుంబం మాత్రం కొంత పెద్దది నేను సమ్మెలో పాల్గొంటే అందుకు ఒకటే కారణం ఉంది ఈ జీవితాన్ని నేను జీవించలేకుండా ఉన్నాను"

దీనిపై మరో వ్యాఖ్యానం అనవసరం!

లోగుట్టు పెరుమాళ్ళకెరుక!

ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో జాతీయాదాయం ఏదో కొంత శాతం పెరిగిందని ప్రభుత్వం అంటూంది. కాని మధ్యతరగతులకు అప్పు మాత్రమే పెరిగిందంటే అతిశయోక్తికాదు తెల్లచొక్కా కార్మికులు పైకి తెల్లచొక్కాలు వేసుకొని తిరుగుతున్నారు కాని లోగుట్టు పెరుమాళ్ళకెరుక! విజయవాడ స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సహకార సంఘంలో సభ్యులు 50 మంది వారు తీసుకున్న అప్పు రు 25000 అంటే యించుమించు తలకొక్కింటికి అప్పు రు 500 ఉన్నది

విజయవాడలో మధ్యతరగతుల రుణభారం గురించి మచ్చుకి ఇది ఒక ఉదాహరణ.

జూలై 8 — పరకాల

కేరళ 'విముక్తి మంత్రుల' పాదువు ఉద్యమం!

కేరళలో కమ్యూనిస్టు పరిపాలనలో ప్రజాభద్రతను దుర్వినియోగ పరుస్తున్నారని కాంగ్రెస్ చేసిన ప్రయాణ ఖర్చులక్రింద, దిన భత్యంక్రింద, జీతాల క్రింద డబ్బు తీసేస్తున్నారని నెత్తిన నోరు పెట్టుకొని కేకలేశారు

'ప్రజాస్వామి' పత్రికలు కేరళలోనూ, దేశంలోని యితర ప్రాంతాల్లోనూ దీనికి బాకాలు పట్టాయి దీనిని అవకాశంగా తీసుకునే విమోచన సమరం సాగించారు. 'పవిత్రమైన' ఆ యుద్ధంలో గెలిచారు. అధికారంలోకి వచ్చారు

కమ్యూనిస్టుల నిరంకుశంనుండి రాష్ట్రాన్ని రక్షిస్తామని, ప్రజాభద్రతాన్ని సద్వినియోగం చేస్తామని, పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు.

అబద్ధాలతో కొంతకాలం కొందర్ని మోసం చేయగలరేమోగాని, ఎల్లకాలం అందర్నీ మోసం చేయలేదనేది జగమెరిగిన సత్యం.

ఈ విషయమే మొన్న అసెంబ్లీలో బైట పడింది.

ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ యీ క్రింది లెక్కలను సమర్పించారు

కమ్యూనిస్టు పరిపాలనలో (మే, జూన్, జూలై - 1957) గాను అయిన ఖర్చు -

మంత్రుల జీతాలు - రు 13,000 ప్రయాణ ఖర్చులు, దినభత్యం కలిపి 7,739 69 న పై మొత్తం 20,789 రూపాయల 69 నయాపైసలు

మరి విముక్తి మంత్రుల ఖర్చులు చూడండి

1960 మార్చి, ఏప్రిల్, మేనెలలకు ఖర్చులు

జీతాలు రు 82,999-99 న. పై. ప్రయాణం, దినభత్యం రు 17,498-8 న. పై మొత్తం ఖర్చులు రు 50,498-12 నయాపైసలు

ఇదీ 'ప్రజాస్వామిక వాదుల' బండారం

ఈవిధంగా ప్రజాధనం సద్వినియోగం చేసే అవకాశం లేకపోవడం వల్లనే పాపం 'ప్రజాస్వామిక వాదులు' రెండు సంవత్సరాలు గిలగిల తన్నుకున్నారు. ఎట్లాగయితేనేం ఈవాదు వారు తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారుగా!

'బాబోయ్!....'

చిత్రకారుడు శ్రీ డి. రాధాకృష్ణమూర్తి

శాస్త్ర విజ్ఞానం - మూల పదార్థాలు

భాస్వరం

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

భాస్వరం (ఫాస్ఫరస్) ప్రాణులకు అత్యవసరమైన మూల పదార్థాలలో ఒకటి. ఇది ఎముకలలోనూ, మెదడులోను కూడా ఉండటం చేత శరీరంలోని జీవకణాల చైతన్యానికీ, మెదడుయొక్క ఆలోచనా శక్తికీ దీని సహకారం ఎంతో ఉండటం స్పష్టమవుతున్నది.

మనం తినే ఆహారంలో ఫాస్ఫరస్ లవణాలు లోపించినట్లయితే మనం నీరసించిపోతాం అందుకే వైద్యులు నీరసంగావు జేవాళికి ఇచ్చే "టానిక్"లలో ఫాస్ఫరస్ లవణాలు హెచ్చుగా ఉంటుంటాయి

మనలాగే పెంకులుకూడా ఫాస్ఫరస్ పైన ఆధారపడి ఉన్నాయి భూమిలో ఫాస్ఫరస్ లవణాలు లోపించినట్లయితే పంటలు బాగా పండవు అందుకే పొలాలు బాగా పండగలందులకు "ఫాస్ఫేట్" ఎరువులు ఉపయోగిస్తారు ఈ బాదుకూడా ఎన్నో జీవాలకు ఆహారసమస్య ప్రధానమవుతున్నగా ఉంటున్నది మనదేశం పారిశ్రామికరంగా వెనకపడిఉండటమేగాక పంటలలోనూ వెనకబడిఉన్నవి అందుచేత మనం అధికాహారోత్పత్తికి తీవ్రమైన ప్రయత్నాలు సాగించాలి ఈ ప్రయత్నాలలో ఎరువులను విరివిగా ఉపయోగించుటం ఒకటి. మీకాలాలు అధికాహారోత్పత్తి సాధించటానికి ఎరువులు ఎంతో ఉపయోగపడ్డాయి

ప్రపంచమంతటా కలిపి ఏటా కోటి టన్నులకు పైగా ఫాస్ఫేట్ ఎరువు ఉత్పత్తి అవుతున్నదట

ఈ ఎరువును ఇప్పుడుభూమిమీదనే గాక సముద్ర జలాలలో కూడా చల్లుతున్నారు ఎందుకంటే ఈ ఎరువు సహాయంతో "చేపలపంట" వృద్ధి అవుతున్నది. రష్యాలోని లెనిన్‌గ్రాడ్ పరిసరాలలోగల చెరువులలో ఎరువు చల్లగా, ఆ చెరువులలోని చేపల ప్రమాణం రెండింతలయిందట. సముద్రపు పాయలలోనూ, తీరాన ఉండే మడుగులలోనూ ఎరువు చల్లుతున్నారు. ఈ ఎరువు సహాయంతో సముద్రంలోని నాచూ, చేపలకు ఆహారంగా ఉండే ఇతర సూక్ష్మజీవాలూ వృద్ధి అవుతున్నాయి, అందు చేత చేపలుకూడా వృద్ధిఅవుతున్నాయి.

ఫాస్ఫరస్ ప్రాణాధారమైన పదార్థం కావడంచేత దాని లవణాలను వివిధ ఆహారపదార్థాలనూ, ముఖ్యంగా రోగిష్టి వాళ్ళుకాగే "మినరల్ వాటర్"లోనూ ఉపయోగిస్తున్నారు.

ఈ నాడు మనం వైట్ లెస్ స్టీల్ లోటాలూ, గిన్నెలూ వాడుతున్నాం ఇవి గట్టిగాఉండి, ఒక్కచోట అరగవు, మరకలు కూడా పుట్టవు ఉక్కును "స్టెయిన్ లెస్" (మరకలు పడనిదిగా) చెయ్యటానికి గాను "ఫాస్ఫేట్" పూతలు పూస్తారట విమానాలపై భాగాలకు కూడా ఇలాటి పూతలేపూసి అవి ఎల్లప్పుడూ

ప్రపంచ శాంతి దూతా!

కె. జితేంద్రనాథ్

"స్వాతంత్ర్యం ప్రపంచ శాంతి, అభ్యుదయం"
ఆ కాంక్షించే ఓ నెహ్రూజీ.....
ఉపన్యాస, విన్యాసాల్లో.....
అరచేత వైకుంఠ మొసరించి!
ప్రపంచ శాంతి దూతగా పేరుగాంచి!!
నీ దేశంలో, నీ ఉద్యోగుల కోర్కెలు
వింటానికే ఇంటర్వ్యూ నిరాకరించావట!!!
సమ్మెలతో ఎచట చూచినా
గందర గోళాలతో, వుండే
ఏ దేశమూ శాంతితో మనలేదని గుర్తించలేదా!
'ఓ శాంతిదూతా!' నీ ఉద్యోగుల కోర్కెలను
'శాంతంగా' ఆలోచించి, నీ దేశంలో
'శాంతి' నెలకొల్పుతామని వెయ్యి కళ్ళతో
ఎదురు చూస్తోందీ ప్రజావాణి.

చిన్నారిలోకం: సీరియల్ నవల



[బరిగిన కథ: బఠానీ అనే పదమూడేళ్ళ కుర్రవాడు నాన్న కోప్పడినందుకు యింట్లోనుండి పారిపోయి విజయవాడ వచ్చాడు. అక్కడ బఠానీ ఒక మీసాల దొంగ చేతిలో పడి, దొంగతనం బలవంతాన నేర్చుకున్నాడు. చివరకు ఎట్లాగయితేనేం బఠానీ ఆదొంగనుండి తప్పించుకుని, అన్నంఅమ్మే ముగ్గురమ్మవద్ద చేరాడు. దుకాణంవద్ద తనకు మామూలివ్వకపోయేసరికి బఠానీని పోలీసు డగాయించాడు. బఠానీ తిరిగి డగాయించేసరికి, బఠానీ ఒక చెంపదెబ్బ వేశాడు. స్పృహతప్పి బఠానీ పడిపోయాడు.]

నాకు తెలివివచ్చేసరికి నా చుట్టూ జనంమూగివున్నారు నా తలకి గాయం తగిలింది. ఎవరో దుకాణం తగ్రాండు కట్టుకూడా కట్టేడు.

'వాడు యీ పోలీసు వాళ్ళకి చెప్పేవాళ్ళేలేరు!' అన్నారు కొందరు

'వాళ్లనని యేంలాభం? ఈ తప్పంతా ప్రభుత్వంది! ప్రభుత్వాన్ని అనాలి!..' అన్నారు కొందరు

'అసలు యీ వెధవలు కేడీగాళ్లు! వీళ్ళకిలా జరగటంలేదే!' అన్నాడు ఒకడు.

ఇలాగ ఎవరికి తోచినట్టూ వాళ్ళు చెప్పుకుంటున్నారు.

నా కళ్లూ, వళ్ళూ యింకా తిరుగుతూనే ఉన్నాయి. లేచి ఓపికతెచ్చుకొని నేను

ఇంతలో ఎవరో ఒకాయన సోడా తెప్పించి, తాగమన్నాడు.

సోడా తాగిన తర్వాత, మాట్లాడే శక్తి వచ్చింది

అతనెవరో గొప్పింటి ఆసామిలాగే వున్నాడు. చేతికి బంగారు వాచీ, వ్రేళ్ళకి రాళ్ళ ఉంగరాలూ, కాళ్లకి సన్నని గొలుసూ, తెల్లని నీ అల్లిచొక్కా వేసుకొన్నాడు ఆయన!

'ఏం నాయనా! నీకు ఎవరూలేరా?..' అని అడిగాడాయన.

'లేరండీ!..నాకు ఎవరూ లేరు!' అన్నాను.

'మరి, యేదయినా పని యిస్తే చేస్తావా!' అని అడిగాడు ఆయన.

'చేస్తానండీ!' అన్నాను.

'అయితే, నాతోరా' రెండుపూట్లా తిండి పెడతానూ, సినిమాకీ, సిగరెట్లకీ డబ్బులు యిస్తానూ' అని చెప్పేడు

ఆయనేం చెబుతున్నాడో నాకేం అర్థం కావడంలేదు. తిండి పెడతానన్నాడుకదా పని యిస్తానన్నాడు. 'సరే' నన్నాను.

అతనితెంట బయలుదేరేను.

'అనాథాశ్రమాలు వున్నాయన్న మాటేగానీ, ఎందుకూ కొరగాని వడీ!....' అన్నాడు ఆయన

'బాగా చెప్పేవు' అన్నాడు ఒకాయన.

'ఏదో మీలాంటివాళ్ళు వుండాలండీ బాబయ్యా!....' అన్నాడు ఓ ముసలాడు.

ఆయన నన్ను కాళ్ళింటికి తీసుకు వెళ్ళాడు

అది పెద్ద డాబాయిల్లు అయింట్లో చాలామంది మనుషులున్నారు పెద్ద పెద్ద మీసాలవాళ్లూ, కాడీలు, కొంతమంది ఆడవాళ్లూకూడా ఉన్నారు.

నేను యిక్కడినుంచీ సుఖపడతానని అనుకున్నాను. కానీ, అలాగ జరగలేదు

అతనెవరో చాలా మంచివాడని అనుకున్నాను కానీ, అతను 'సారా' వ్యాపారంచేసే పెద్ద మనిషి!

మొదటి రెండురోజులూ రెండు పూటలా అన్నపెట్టి ఏవో యింట్లో పనులే చేయించారు.

కానీ, తర్వాతమాత్రం నేను సుఖపడ్డ రోజు అంటూ లేదు!....

లకి డబ్బుయిచ్చి పంపేశాడు.

సారా అమ్మేసి మేము యింటికి వెళ్ళేసరికి రాత్రి పన్నెండు గంటలయింది అప్పుడు చన్నీళ్ళు స్నానం చేసి, అన్నం తిని పడుకున్నాను బాగా అలసిపోయి వున్నానేమో, వెంటనే నిద్రపట్టేసింది

రెండుమూడు రోజులు నేను సారా అమ్మగానికే వెళ్ళాను.

తిర్వాతమాత్రం నన్ను సారా అమ్మగానికి పంపలేదు పైపూళ్ళకి వెళ్ళి సారాతెచ్చే మా ముఠావాళ్ళే నన్ను పంపమంటే వాళ్ళ వెనకాల వెళ్ళేవున్నారు.

నేను ఆరోజు రాత్రి వాళ్ళతో బయలుదేరి వెళ్ళేసరికి నేను చెయ్యవలసిన పనంతా వాళ్ళుచేసేస్తే వాళ్ళు ఊరికి కొంచెం దూరంలో ఉన్నచిన్న చిన్నపల్లెటూర్లకు వెళ్ళారు అపల్లెటూర్లలో సారా తయారుచేస్తారు ఆ సారాని కాగు చక్రాలలో వుండే రబ్బరు ట్యూబుల్లో పోస్తారు రాత్రిపూట వెళ్ళి ఆ ట్యూబుల్ని యిక్కడికి తీసుకురావాలి

ఆ వూళ్ళకి నడిచే వెళ్ళాలి కాబట్టి అడ్డదార్లంట వెళ్ళేవాళ్ళు. అడ్డదార్లు బావుండవు ఆ దార్లలో రాళ్ళూ, గోతులూ, ముళ్ళతుప్పలూ, పాము పుట్టలూ ఉండేవి

సారా తెచ్చేటప్పుడు నేను ముందుగా నడవవలసి వచ్చేది నడవడం కూడా కాదు. పరిగెత్తడమే! నేను ముందుగా వెళ్ళి దారిలో పోలీసులున్నారేమో చూస్తూండాలి ఒకవేళ వున్నట్టయితే వెంటనే వెనక్కు పరిగెత్తుకు వెళ్ళి ఆ విషయం వాళ్ళకు చెబితే, వాళ్ళు మరో దారంట వెళ్ళేవాళ్ళు నాకు ముందుగా సైకిలుమీద మరోడు వెళ్లేవాడు. వాడి పనికూడా యిదే!

మళ్ళుల్ని పాత పోలీసులయితే యేమీగాక అవరు కొత్త పోలీసులయితే మాత్రం జేబుల్లో పెట్టేస్తారు అంచేత జాగ్రత్తగా వుండేవాళ్ళం

వాళ్ళందరికీ అయితే కాలికి చెప్పులుండేవి. కానీ నాకు చెప్పులు కూడాలేవు అంచేత వాళ్ళల్లో మళ్ళు గుచ్చుకునేవి. కాలవళ్ళకి రాళ్ళు తగిలేవి ఆ చీకట్లో కళ్లుకూడా కనిపించేవికావు అంచేత, ఎప్పుడే విషజంతువు వచ్చి కరుస్తాందో అని గుండె దిక్కు దిక్కుమటుంూండేది!

రాత్రి తొమ్మిది గంటలకి కాలిలో, తెల్లవారు ఝామున నాలుగూ, అయిదు గంటలకి తిరిగి వచ్చే వాళ్ళం!

కొన్నాళ్ళపాటు యీ బాధలు పడ్డాను.

నన్ను తీసుకొచ్చినతనితో నేనీ బాధలుపడలేను నన్ను వదిలేయండి!' అని చాలాసార్లు అడిగాను

పిచ్చి పిచ్చిగా కూగక 'పని చూసుకో! పారిపోడానికి ప్రయత్నించకు! మరిన్ని చిక్కుల్లో పడతావు ఫో!..' అని కసిరేడు ఆయన

అలా ఆయన అనడంతో నాకు బెంగపట్టుకుంది.

నేరం యిక్కడ వుండిపోవాలి కాబోలు అనిపించింది అమ్మనీ, నాన్నగారినీ, అక్కయ్యనీ, చెల్లాయినీ చిన్నతమ్ముణ్ణీ చూసి ఎన్నాళ్ళయిందో!

ఇంక వాళ్ళని నేను చూడను కాబోలు అనిపించింది

నాకు ఆరోజు రాత్రే తీవ్రంగా జ్వరం వచ్చింది. కానీ, సారా తీసుకురావడానికి వెళ్ళకతప్పలేదు నేను యింటికి వచ్చేసరికి జ్వరం యెక్కువై పోయింది!

ఇంటిదగ్గర అయితే నాన్నగారు గుండెప్పిండేశారు అన్నయ్య బిత్తాయి పండూ, ద్రాక్షపళ్ళూ తెచ్చి యిచ్చేవాడు, ద్రాక్షపళ్ళూ తెచ్చి యిచ్చే

శ్రీ పిళ్లా సుబ్బారావు శాస్త్రి

అలాగే, ముక్కు మూసుకొని అమ్ముతున్నాను.

సారా సీసాలన్నీ అక్కడ వున్న మునిసిపాలిటీ మురికికుండీలో పెట్టి, సారా అమ్మడం అయిపోగానే ఒక దానికింద ఒకటి నాకుఅడిస్తున్నారు

సారా తాగినవాళ్ళు తూలుతూ, నోటికొచ్చినట్టూ అక్కడే అరుస్తున్నారు వాళ్ళని చూస్తూంటే నాకు భయంకూడా వేసింది.

ఇంతలో యిద్దరు పోలీసులు వచ్చేరు వాళ్ళని చూసేసరికి నాగుండె గుభేలుమంది

సారా యిలా అమ్మకూడదు. తాగకూడదు. అలా తాగినా, అమ్మినా కూడా పోలీసులు పట్టుకొని జయిల్లో పెడతారు

అందుకే నాకు భయం వేసింది

'ఎవరిదీ దుకాణం,' అని అడిగేడు పోలీసు.

ఇంతలో నాతోకూడా వచ్చిన వాళ్ళలో ఒకడు వచ్చి 'మనదే గురూ!....' అన్నాడు

'చంపావుపో!.. మనదేనా? ఎవరో కొత్త తగ్రాండులా వుంటే అడిగాను. మా చిన్నమ్మాయి, ఒంట్లో బాగులేదు. డాక్టరుగారు ఇంజక్షనులు యివ్వాలన్నారు మా మామూలు తొందరగా పడై!..' అన్నాడు ఆ పోలీసు.

మామూలు అంటే యిక్కడ పావలాకాదు రెండు రూపాయలు! సారా అమ్మినందుకు జయిల్లో పెట్టకుండా ఉండే దుకు రోజుకు రెండు రూపాయలు పోలీసులకి యివ్వాలి

నాతోకూడా వచ్చినవాడుపోలీసు వాడు కానీ, యిక్కడ నుంచిపోయేవాళ్ళు కూడా యిచ్చేవాళ్ళెవరూ కాకులేరు.

నేనిలా 'యేడుకు పారిపోయి వచ్చానూ?

మూడురోజులు జ్వరంతో బాధపడ్డాను ఆ మూడురోజులూ కూడా అన్నం తినలేదు

ఆ ఇంట్లోపనిచేసే వాతయ్య అనే ముసలాడు మాత్రం రెండురోజులు టీ తెప్పించి యిచ్చేడు

నాలుగోరోజున జ్వరం తగ్గింది కొంచెం అన్నం తిన్నాను.

అయిదోరోజున నన్ను తీసుకు వచ్చి నతను నన్ను పిలిచి, యిద్దరు ఆడవాళ్ళను చూపించి, 'ఇవాళ నువ్వు వాళ్ళకి వెళ్ళక్కర్లేదు! వీళ్ళతో వెళ్ళు! వాళ్ళు చెప్పినట్టూ చెయ్యి!' అని చెప్పేడు

'సరే' నన్నాను.

ఆ ఆడవాళ్లు ఎవరు అనుకున్నారు? వాళ్లని నగలదొంగలు అంటారు వాళ్ళు సినిమాకి వచ్చే ఆడవాళ్ళ మెళ్లోనో వున్న బంగారు నగలూ ఆపేదొంగలించి తీసుకుపోతూంటారు

ఆ ఆడవాళ్ళు యిద్దరు సాయంత్రం అయే సరికి చక్కగా ముస్తాబు అయేసరికి చూట్టానికి చాలాగొప్పింటి వాళ్ళలాగా అలంకరించుకున్నారు నాక్కూడా ఒకచొక్కా నిక్కరూ యిచ్చేరు

వాళ్ళిద్దరూ నన్ను రిక్షామీద ఓ సినిమా హాలుకి తీసుకు వెళ్ళారు

హాలుదగ్గర జనం కిటకిట లాడిపోతున్నారు. ఆడవాళ్ళు కూడా చాలామంది వచ్చారు టిక్కెట్లు యిచ్చే దగ్గర ఒకరిమీద ఒకరు పడి దెబ్బలాడుకుంటున్నారు'

ఆయిద్దరూ నన్ను అక్కడ నుంచో పెట్టి, జాగాబాధాపడి... టిక్కెట్లు తెచ్చారు ఒకరు బెంచీ టిక్కెట్టు యింకొకరు నేలటిక్కెట్టూ తీసుకున్నారు నాక్కూడా బెంచీటిక్కెట్టు కొన్నారు నేను బెంచీ టిక్కెట్టు కొనుక్కున్న అమ్మాయితో వెళ్ళి, ఆ అమ్మాయి పక్కనే కూర్చున్నాను. జనం మాత్రం ఒకరిమీద ఒకరు పడిపోతూ క్రిక్కిరిసి వున్నారు

లైట్లు ఆరిపోయాయి. సినిమా మొదలుపెట్టేరు కానీ, గోలమాత్రం యింకా తగ్గలేదు ఇంతలో 'బఠానీ.... బఠానీ' అనే కేక వినిపించింది

'బఠానీ! మీ అక్క పిలుస్తోంది, వెళ్ళు! ఇదిగో', యీ డబ్బులుకూడా నీదగ్గరే వుంచు' అంటూ, నా నిక్కరు జేబులో డబ్బులు పడేసింది ఆ అమ్మాయి కానీ, అవి డబ్బులుకావు టిక్కెట్లు యిస్తున్నవాడే బుకింగులో కత్తిరించేసింది కాబోలు అవి బంగారు నగలు!

నేను అతికష్టమ్మీద, నానా బాధలూ పడి నేలటిక్కెట్టు తీసుకున్న అమ్మాయిదగ్గరికి వెళ్ళేను

'నువ్వు వచ్చేవో లేదోనని పిలిచేను వెళ్ళి అక్కడే కూర్చో! జాగ్రత్త!!' అంటూ, జాజేబులో ఓనక పడేసింది ఆ అమ్మాయి అదేమిటో యెలాగవుంటుందో కానీ గాలా బరువుగా వుంది.

నేను బయటికి వచ్చేశాను నేను ఎంత త్వరగా నడిచి బయటికి వచ్చేశో నాకే తెలీదు

బయట మా వాళ్ళు యిద్దరు వున్నారు వెళ్ళి వాళ్ళకు కలుసుకున్నాను

'సరే, సైకిలుఎక్కు!' అంటూ నన్ను సైకిలుమీద యెక్కించుకొని తీసుకు పోయారు వాళ్ళు

ఒకటి బంగారు గొలుసూ, రెండోది రాళ్ళ నెక్లెస్సు నట!.... రెండూ ఖరీదయినవే!

ఇంకోగంటన్నరకి ఆ ఆడవాళ్ళిద్దరు కూడా యింటికి చేరుకున్నారు.

పోలీసులు యిప్పుడే వచ్చారు. రాళ్ళ నెక్లెస్ కోసం యిప్పుడు వెతుకుతున్నారు' అంటూ నవ్వుతూ చెప్పింది ఒక అమ్మాయి

నేను వాళ్ళతో రెండుమూడుసార్లు సగల దొంగతనానికి వెళ్ళేను.

సారా మహావాళ్ళతో 'తిరుపతి' అనేవాడితో నాకు బాగు పరిచయం అయింది.

వాడు ఓనాడు రాత్రి నన్నుతనతో రమ్మని పిలిచాడు సరేనని నేనుబయలుదేరేను

'నువ్వు యిప్పట్నుంచి మాతో తిరగాలంటే మా యీడు వచ్చేసరికి.... యిలాంటి మహాలక్షి పందమహాలక్షి నాయకుడి కవుతావు' అన్నాడు తిరుపతి

అలాగా అన్నాను నేను

(సశేషం)

దొంగ నోట్లను ముద్రిస్తున్నారనే అనుమానంపై మైసూరులో ఒక హోటలులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

'నీదే జయం': టి. రెడ్డియ్య

జయము నిశ్చయమ్మురా! భయమ్ము లేదురా! [జ]
జంకు గొంకు లేక ముందు సాగిపొమ్ము రా
ఏనాటికైన స్వార్థపరుల ప్రభుత మారునోయ్!
ఏనాటికైన నైతికులి రాజ్యమమరునోయ్ సమత కూరునోయ్
ఆనాడే ప్రజలకున్న నరకబాధ తీరునోయ్ భవితమా నోయ్ [జ]
రోసాన నిల్చి వేగమే ద్వేషాల కూల్చవోయ్
జేజాన్న స్వర్గసీమగా చేయబూనవోయ్ ధ్యేయమిదేనోయ్
విశాల మానవాళికీ వేవెలుగు చూపవోయ్
విజయమందవోయ్ [జ]
ఈ దిక్కులేని దీనజనుల నైక్యపరచవోయ్
తమ డొక్కలెండు కారణాల లెక్కజెప్పవోయ్
లెక్కజెప్పవోయ్
తమ హక్కులేవో తీర్చుకొనెడి యుక్తి నేర్పవోయ్
శక్తిగూర్చవోయ్ [జ]

[జయము నిశ్చయమ్మురా అను పాట మాదిరి]